Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist
**Fellowship trained in Glaucoma**

**ANTHONY J. MICALE, MD**
**Pediatric eyecare**

**GEORGE KNEISSER, MD**

*New Introductory LASIK Offer!!!*

Comprehensive eye exams
Cataract surgery; small incision, no stitch surgery
Glaucoma surgery
Laser surgery
Eyelid surgery
Diabetic eye exams
Contact lenses
Onsite optical shop

Most insurance plans accepted
Evening hours and Saturdays available
Appointments available at two locations:

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**www.bayshoreophthalmology.com**

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**

Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

ఎండమావులు

పూడిపెద్ది శేషుశర్మ

వచ్చేవారంలో తను పంపాల్సిన వ్యాసంలో తప్పులు దిద్దుతూ కిచెన్ టేబిల్ దగ్గర కూర్చుంది శారద. ఇండియా ఎబ్రాడ్‌లో విలేఖరి వృత్తి శారదది. అమెరికాలో స్థిరపడ్డ భారతీయుల జీవితాలకి సంబంధించిన సమస్యలమీద ప్రత్యేక వ్యాసాలు వ్రాస్తూంటుంది శారద. తనవృత్తి ద్వారా రకరకాల వ్యక్తులను పరిచయం చేసుకొని, వారు ఈ అమెరికా దేశంలో ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో, వాటిని ఎలా పరిష్కరించ గలుగుతున్నారో, సంఘంద్వారా వారికి ఎటువంటి సహాయం కలుగుతోందో, క్లిష్టమైన పరిస్థితులలో చిక్కుకొని, బయటపడడానికి దారి తెలియక, ఆ సమస్యలకే ఎలా ఆహుతి అయిపోతున్నారో తెలుసుకొని మానసికంగా చాలా ఎదిగింది శారద. ఇండియా ఎబ్రాడ్‌కి పని చేసిన ఈ ఐదు సంవత్సరాలలో ఎంత అనుభవం సంపాదించానో అని అనుకుంటూ కాఫీ కప్పు కడగటానికి సింక్ దగ్గరకు వెళ్లింది శారద. ఫోన్ రింగయింది. రిసీవర్ ఎత్తింది.

''మిస్ రావ్'' మధురంగా ఉంది అవతలి గొంతు.

''ఎస్ ప్లీజ్ మిసెస్ రావ్'' స్పష్టంగా చెప్పింది శారద.

'' నాపేరు చంద్ర. పూర్తి పేరు చంద్రమూర్తి. గత నెల్లాళ్లుగా ఇండియా ఎబ్రాడ్‌లో మీ వ్యాసాలు చదివా. అందుకే ఫోన్ చేస్తున్నా. ఇంతకీ మీరు తెలుగు వారా? కన్నడవారా? '' అడిగింది ఇంగ్లీషులో.

''మాది హైదరాబాదు. తెలుగు దాన్నే'' ఇంగ్లీషులో సమాధానం చెప్పింది శారద.

''మరేం, మనం తెలుగులో మాట్లాడుకోవచ్చు. మేమూ తెలుగు వాళ్లమే. నేను కలకత్తాలో పెరిగా. అయినా తెలుగు బాగా వచ్చు. ముందు లెట్ మి కంగ్రాట్యులేట్ యూ. మీరు వ్యాసాలు బాగా వ్రాస్తారు. ఫీల్డ్ వర్కు బాగా థరోగా చేస్తారు'' ప్రశంసించింది చంద్ర.

''థాంక్స్ '' అంది శారద.

''ఇప్పుడు అసలుసంగతి చెప్పనీండి. ఈ మధ్య 'అమెరికాలో స్థిరపడ్డ భారతీయవయోజనుల (ది ఏజింగ్ ఇండియన్సు) సమస్యలు ' అనే శీర్షికతో మీరు వ్యాసాలు వ్రాశారు. అందులో మీరు చర్చించిన సమస్యలు ఏమిటి?

మొదటిది: వృద్ధాప్యంతో ఇండియాలో కాటికి కాళ్లు చాచి కూర్చున్న తల్లి దండ్రుల గురించి, ఈ దేశంలో సెటిలయిపోయిన భారతీయులు ఎలా బాధ పడుతున్నారో.

రెండవది: రిటైర్‌మెంట్ వయస్సు దగ్గర పడుతూంటే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండి, ఇంట్లో కూర్చొని ఎంప్టీ నెస్ట్ సిండ్రోమ్‌తో ఇలా బాధపడతామా, అనే వ్యథతో సతమతమవుతున్న వాళ్లను ఇంటర్వ్యూ చేశారు, బాగుంది.

మూడవది: హఠాత్తుగా భార్యో, భర్తో, తల్లో, తండ్రో చనిపోతే పద్ధతి ప్రకారం అంత్యక్రియలు చేసే పురోహితులు లేక, ఏంచెయాలో తెలియక ఇరకాటంలో పడ్డ వ్యక్తుల గురించి వ్రాశారు.

కాని ఇంకో ముఖ్యమైన సమస్యను మీరు ముట్టనైనా లేదు.'' తన మనస్సులోని అభిప్రాయాన్ని వ్యక్త పరచింది చంద్ర.

''అదేమిటో చెప్పండి. మీతో మాట్లాడుతూ ఉంటే చాలా స్టిమ్యులేటింగ్ ఉంది. '' అంది శారద కుతూహలంగా.

''నాలాంటి ఒంటరి వాళ్లగురించి. చూడండి. నాకు 54 సంవత్సరాలు. నేను యువతిని కాను. మధ్యవయస్కురాలిని. నాకు ఇద్దరు పిల్లలు. మా అబ్బాయికి 28 సంవత్సరాలు. ఈ మధ్యనే ఒక అమెరికను అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. మా అమ్మాయికి ముప్పై ఏళ్లు. నాలుగేళ్లక్రితం మేమే శాస్త్రోక్తంగా ఒక మరాఠీ అబ్బాయితో పెళ్లి చేసేం. వాళ్లకి ఒక కూతురు. రెండేళ్లక్రితం మాఆయన 58 సంవత్సరాల వయస్సులో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయారు. మా అమ్మాయీ, అల్లుడూ 2000 మైళ్లదూరంలో కాలిఫోర్నియాలో ఉంటారు. నా కొడుకూ కోడలూ న్యూయార్కులో ఉంటారు. నేను మా స్వంత ఇంట్లో ఈ చికాగోలోనే ఉంటాను. నాకు ఉద్యోగం ఉంది. నా స్వాతంత్ర్యం నాకుంది. డబ్బు విషయంలో ఇబ్బందులు లేవు. కాని ఒంటరితనం భరించలేకపోతున్నాను. అలా అని వెళ్లి నా కూతురింట్లోనో కొడుకింట్లోనో కూర్చోలేను. నా ఒంట్లో శక్తి ఉన్నంత కాలం ఎవ్వరిమీదా ఆధార పడి ఉండడం నాకు ఇష్టంలేదు. నేను చాలా ఉత్సాహంతో చాలా ప్రోగ్రాముల్లో పాల్గొంటా. కాని ఒంటరిగా ఇంకా పాతికేళ్లు జీవితం ఎలా గడపాలా అని ఆలోచిస్తూ ఉంటా. నా లాటి వాళ్లు ఈ దేశంలో ఇంకా ఉండే ఉంటారు. మీరు మిగతా సమస్యల గురించి మీ పేపరులో ఎలా ప్రకటించారో అలాగే ఈ విషయం గురించి కూడా నలుగురికీ కాస్త తెలిసేలా చేస్తే నాలాంటి వాళ్లు మీకు ఋణపడుతారు. నలుగురితో మాట్లాడితే మిగతా వాళ్లు ఈ సమస్యని ఎలా ఎదుర్కుంటున్నారో తెలుస్తుంది. అంతే కాదు, ఒక నావలో పయనిస్తున్న నలుగురుని కలిస్తే కాస్త కాలక్షేపం. సమస్యలకు సమాధానాలు కూడా దొరక వచ్చునేమో అంటూ ఆపింది చంద్ర. ఆమె ఆలోచనావిధానాన్ని మెచ్చుకోకుండా ఉండలేక పోయింది శారద.

''చంద్రగారూ- మీరు మనస్సులో ఉన్న ఆలోచనలని చక్కగా, క్లుప్తంగా వ్యక్త పరిచినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అవుతే మీరు ఏమీ అనుకోనంటే ఒకటి అడుగుతా. మీరు మళ్లీ ఎందుకు పెళ్లి చేసుకోగూడదు/'' అడిగింది శారద.

''చేసుకుంటే తప్పు లేదనే నా ఉద్దేశ్యం. కాని ఎటువంటి వాడిని చేసుకోవాలి? అమెరికన్‌నా, లేదా ఇండియన్ నా? నావయస్సుకి తగ్గ ఇండియావాడు నాకు ఎక్కడ దొరుకుతాడు? మీ ఇడియా ఎబ్రాడ్‌లాంటి పత్రికల్లో ప్రకటించడానికి నేనేం పాతికేళ్ల కన్యను కాదు గదా! అందుకే నేనన్నది. మీరు మాలాంటి వారిగుగించి , వ్యాసాలు వ్రాసి ప్రకటిస్తే నాలాంటి వారి నందరినీ ఒకచోట ప్రోగు చెయ్యటానికి అవకాశం కల్గుతుందేమోనని'' అంటూ ఆగింది చంద్ర.

''నిజమే చంద్రగారూ. ఇటువంటిసమస్య గురించి నేనెప్పుడు ఆలోచించ లేదు సుమండీ! మీరు మంచి ఆలోచన చెప్పారు. వచ్చే జూన్‌లో ఇండియా ఎబ్రాడ్ ఫోరమ్ ఆన్ ఏజింగ్ ఇండియన్సు అనే కాన్ఫరెన్సు ఒకటి చేస్తున్నాం. అందులో ఈ విషయం గురించి తప్పక చర్చిద్దాం. కాన్ఫరెన్సుకి వచ్చిన వాళ్లలో ఆసక్త ఉన్న వాళ్లు వేరేగా డిన్నర్ మీటింగ్ పెట్టుకొని, కలిసి మాట్లాడుకోవచ్చు. మీరూ ఈ ఊళ్లోనే ఉంటారు కాబట్టి ఈ కాన్ఫరెన్సు విషయంలో మాకు సహాయం చేయవచ్చు కదా!'' అడిగింది శారద.

''తప్పకుండా శారదా! నేనేకాదు నాకు తెలిసిన పంజాబీ ఆవిడ ఒకామె ఉంది. 48 సంవత్సరాలు నీలమ్‌కి. ఐదేళ్లక్రితం వాళ్లాయన పెట్టే బాధలు పడలేక, వాళ్ల అక్కచెల్లెళ్లు గొడవ చేస్తే, విడాకులు తీసుకుంది. ఆవిడ అంటే పిల్లలు పెద్దవాళ్లయిపోయారు. ఒంటరి తనంతో బాధ పడిపోతోంది. చాలా గంభీరమైన మనిషి. ఎక్కువ మాట్లాడదు. ఏదో నర్సింగ్ హోమ్‌లో వాలంటీరు పని చేస్తుంది. కాని ఎన్నాళ్లిలా ఒంటరిగా ఉండాలి అన్నది పెద్ద సమస్యే. ముఖ్యంగా మగవాళ్లకి ఇంకా పెద్ద సమస్య అది. మీతో చాలా చనువుగా మాట్లాడేస్తున్నా. నా తరహానే అంత. మా ఆఫీస్‌లో ఒక అమెరికన్

ఉన్నాడు. ఏభైపైన ఉంటాయి. డివోర్స్‌డ్. ఆయనకి ఇండియన్ ఫుడ్ అన్నా, కల్చర్ అన్నా చాలా ఇష్టం. నాతో చాలా స్నేహంగా ఉంటాడు. తనతో సినిమాలకి డిన్నర్లకి రమ్మంటాడు. వెళ్లవచ్చు. కాని అతను ఏ ఉద్దేశ్యంతో పిలుస్తున్నాడో నాకు తెలీదు. అనవసరంగా అతన్ని ఎంకరేజ్ చెయ్యడం నాకు ఇష్టంలేదు. అంతే కాదు నేను ఒక అమెరికనుని పెళ్లి చేసుకుంటే, నాకొడుకు ఫరవా లేదుకాని, నా కూతురూ, అల్లుడు హర్షించరు. నా మనవరాలు నా అమెరికను భర్తని ''తాతయ్యా'' అని పిలవగలదా? ఏమిటో, ఇవన్ని నాకో పెద్ద సందేహాలు.''

''మరి ఈ విషయాలు మీ పిల్లలతో గాని, స్నేహితులతోగాని చర్చించలేదా?'' కుతూహలంగా అడిగింది శారద.

''ఇదిగో శారదా, మా అమ్మాయి నేను చెప్పింది విని నాకు మంచి సలహా ఇస్తుందన్న నమ్మకం నాకు లేదు. ఇటువంటి విషయాలగురించి ఫ్రీగా మాట్లాడే స్నేహితులు లేరు. నిజం చెప్పాలంటే ఎందుకో చాలామంది ఇటువంటి విషయాలు పూర్తిగా అర్ధం చేసుకొని మనస్ఫూర్తిగా సమర్ధిస్తారన్న నమ్మకం నాకు లేదు.' అంది చంద్ర నిర్లిప్తతతో.

''చంద్రగారూ, మీరేమి అనుకోనంటే, నాకు మీ ఫోన్ నంబరు ఇస్తారా! సాయంత్రం మీతో మాట్లాడతా. ఇంకొంచం సేపట్లో నేనొక ఇంటర్వ్యూకి వెళ్లాలి'' అంటూ చంద్ర ఫోన్ నంబర్ తీసుకొని, తయారవడానికి గదిలోకి వెళ్లింది శారద.

* * *

ఒక ఏడాది గడచింది. ఒకరోజు శారద భర్త గోపాల్ షాపింగ్ నుంచి తెచ్చిన సామాన్లు కిచెన్‌లో పెడుతూ, ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్న శారద సంభాషణ విన్నాడు.

''నాకు చాలా సంతోషంగా ఉంది. విష్‌యూ ఆల్ ది బెస్ట్, గోపాల్ ఇప్పుడే ఇంటికి వచ్చేడు. వనుండి. మళ్లా మాట్లాడతా'' అంటూ, ఫోన్ పెట్టేసి, ''చంద్ర ఫోన్ చేసారు'' అంది గోపాల్‌తో శారద.

''చంద్ర అంటే డైనమిక్ లేడీ అంటావు నువ్వు. ఆమధ్య ఎక్కడో కలిసా. ఆవిడేనా'' అడిగాడు గోపాల్రావు.

''అవును గోపాల్. ఇంతకుముందు ఆవిడ గురించి వివరంగా నీకు చెప్పా. మిడిల్ ఏజ్డ్ మనిషయినా చిన్న వయస్సులో ఉన్న మనిషిలా కనిపిస్తుంది. చాలా చురుకు. చలాకీదనం, చక్కదనం అన్నీ ఉన్నాయి. కాని ఏంలాభం? ఒంటరితనం ఒక శాపమై కూర్చుంది ఆవిడకి. తనలా ఒంటరితనంతో బాధపడుతున్న భారతీయులందరినీ ఒక దగ్గరకు తీసుకు రావాలని ఎంతో తాపత్రయం పడుతూ ఉంటుంది. ఏవో డిన్నర్లు, మీటింగులూ ఎరేంజ్ చేస్తూఉంటుంది కూడా. అస్సలు చెప్పబోయేదేమిటంటే మా చికాగో బ్రాంచి ఎసోసియేట్ ఎడిటర్, రమేష్ త్రివేదీ లేడూ, వండర్‌ఫుల్ జర్నలిస్టు, వెరీ సొఫిస్టికేటెడ్ ఫెలో. అతడు, భార్య రెండేళ్లక్రితం డివోర్స్ తీసుకున్నారు. ఆవిడ అమెరికన్. చాలా డిమాండింగ్. రమేష్ ప్రాణాలు తీసేసేదని అందరూ చెప్పుకుంటారు. ఈయన మంచివాడు, నెమ్మదస్తుడూ వాళ్లావిడ గయ్యాళిట. బిట్టర్ డివోర్స్‌లే వాళ్లది. ఆయనకి అరవై సంవత్సరాలయినా ఉంటాయేమో. అలా అనిపించడు కాని ఈ మధ్య ఇండియన్ కల్చర్ అన్నా, రెలిజియస్ ఫంక్షన్స్ అన్నా చాలా ఆసక్తి కనబరుస్తున్నాడు. ఆ. మధ్య ఎజింగ్ ఇండియన్స్ కాన్ఫరెన్స్‌లో చంద్రని రమేష్‌కి పరిచయం చేసాను. ఒకరంటే ఇంకొకరికి గురి, గౌరవం కుదిరినట్టు కనిపిస్తోంది. ఇందాకల చంద్ర చెప్తున్నారు. చాలా సార్లు డిన్నర్లకి, కచ్చేరీలకి వెళ్లారుట. చంద్ర కలకత్తాలో పెరిగారు కదా! హిందూస్తానీ సంగీతం అంటే చాలా ఇష్టం. రమేష్‌కి కూడా ఇండియన్ మ్యూజిక్ మీద ఈ మధ్య ఆసక్తి బాగా పెరుగుతోంది. ఆవిడ గొంతులో ఒక రకమైన సంతృప్తి వినిపిస్తోంది. వాళ్లిద్దరికి కుదిరితే బాగానే ఉంటుంది. రమేష్‌కా పిల్లల్లేరు. అంచేత ఆ బెడద లేదు.'' అంది శారద.

'ఏమో శారదా. ఈ మధ్య నా జ్యూయిష్ ఫ్రెండ్ ఒకాయన భార్య చనిపోతే, ఒంటరితనాన్ని భరించలేక, చిన్ననాటి స్నేహితురాల్ని తొందరపడి పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు ఛస్తున్నాడు. అడకత్తెరలో పోకచెక్కలా ఉంది అతని పరిస్థితి. ఆ క్రొత్త భార్యని భరించలేడూ, అలాగని వదలలేడూ. నన్నడిగితే ఒంటరితనానికి భయపడి, తొందరపడి ఊబిలోకి దిగేబదులు, బ్రహ్మచారిగా ఉండిపోవడమే మంచిది.'' అన్నాడు గోపాల్రావ్.

''సరేలె మనదాకా వస్తేనేగాని మనకు తెలియదు. వాళ్లబాధలేవో వాళ్లు పడతారు. మనసహాయం కోరితే మనం చేద్దాం. లేకపోతే లేదు'' వంటకు ఉపక్రమించింది శారద.

* * *

డోర్ బెల్ మ్రోగింది. తలుపు తీసింది శారద. ఎదురుగా చంద్ర నిలబడి ఉంది.

''రండి చంద్రా. బాగా అలసిపోయేరు. లోపలకు రండి.'' అంటూ చంద్రని ఆహ్వానించింది శారద.

''ఏం లేదు శారదా. ఈ రోజంతా సూప్ కిచెన్‌లో పనిచేసి వచ్చా. చలికాలంకదా! చాలా మంది వచ్చేరు. అక్కడ పని ముగించుకు వస్తున్నా'' అంది చంద్ర. సోఫాలో కుర్చుంది.

వేడివేడిగా మసాలా టీ చేసి అందించింది శారద.

ఇద్దరూ ఏవో పిచ్చిపాటీ మాట్లాడుకో సాగారు.

''ఇంతకీ రమేష్ ఎలా ఊన్నారు? ఈ మధ్యనాకు కనబడనే లేదు'' అడిగింది శారద.

''ఏమో మరి. అన్నట్టు మీకు నేను చెప్పనేలేదు. రమేష్‌కి నా పంజాబీ ఫ్రెండ్ నీలమ్‌కి పెళ్లి'' అంటూ ఆగింది చంద్ర.

ఆశ్చర్యపోయింది శారద,

''నాకు తెలుసు. ఇది మీరు ఊహించని వార్త అని. కాని నేను గ్రహించినదేమిటంటే, రమేష్ భార్య చాలా డిమాండింగ్. వాళ్లు చాలా గొడవలు పడ్డారు. నేను చాలా ఫ్రీగా మాట్లాడతా. మనస్సులో ఉన్నది ఖచ్చితంగా చెప్తా. అది చూసి రమేష్ కొద్దిగా జంకి నట్లున్నాడు. నీలమ్ చాలా నెమ్మది. అన్నిటికీ సర్దుకుపోయే మనిషి. వాళ్లాయన టార్చర్ చెయ్యకుండా ఉంటే ఆయనతోనే కలిసి ఉండేది. అలాంటి మనిషయితె గొడవలు రావనుకున్నాడు రమేష్. ఐ కెనాట్ బ్లేమ్ హిమ్. వెల్ లైఫ్ గోసాన్. మన బ్రతుకు మనం బ్రతకాలి.'' నిర్లిప్తతతో అంది చంద్ర..

ఇదే పూర్వం రోజుల్లో, ఇండియాలో అయితే, వితంతువులు రామా కృష్ణా అంటూ భగవస్సనిధిలో జీవితం గడిపేశావారు. కాని ఈ ఆధునిక వయోజన భారతస్త్రీకి, వితంతువుగా అవడంకాని, విడాకులు ఇవ్వడంకాని, ఒకరకంగా ఆశాన్నిపాతం, జైలుశిక్ష. అన్నీ ఉండికూడా ఏదో వెలితితో జీవితం గడపాల్సి వస్తుంది. మరి సంఘం మారాలా! మారుతోంది. ఆ మార్పుతో వచ్చే కష్టసుఖాలేమిటో అంటూ ఆలోచిస్తూ వంటింట్లోకి దారి తీసింది శారద.

---

''మరీ తక్కువ విషయాల గురించి మరీ ఎక్కువ తెలిసిన వాడిని నిపుణుడు అంటారు.''

– నికొలాస్‌ము (రేబటర్

# అత్త గా(వా)రి సొమ్ము

- వేమూరి వేంకటేశ్వరరావు

అత్తగారి సొమ్ము అల్లుడు ధార పోసేడు అనే సామెత మనందరికి తెలుసు. ఒకరి సొమ్ముని మరొకరు దానం చేసినప్పుడు ఈ సామెతని వాడతారు.

అమెరికాలో అమెరికన్ ప్రభుత్వాన్ని అంకుల్ శేం అనటం వినే ఉంటారు. అంటే ప్రభుత్వం వారి సొమ్ము మావగారి సొమ్మన్న మాట. మావ గారైతే నేమిటి, అత్తగారైతే నేమిటి, రెండూ ఒకటే కనుక పై సామెతని కొద్దిగా మార్చి, అత్తవారి సొమ్ముని అల్లుడు ధారపోసేడు అని మార్చుకుందాం. ఏం?

ఇప్పుడు అమెరికాలో అత్త వారి సొమ్ముని ఎలా ధార పొయ్యటమో చెబుతాను. అమెరికాలో అత్తవారంటే ప్రభుత్వం వారు అని అన్వయించుకోవచ్చని చెప్పేను కదా. అంటే ప్రభుత్వం వారి సొమ్ముని మనం ఎలా ధార పొయ్యటమో చెబుతాను.

ప్రభుత్వం వారికి డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? మనం అంతా పన్నులు కడితే వస్తుంది. అది నా డబ్బు, మీ డబ్బు, మనందరి డబ్బు. అందులో నా డబ్బు కంటె మీ డబ్బే ఎక్కువ వుంది. ఈ డబ్బుని ఖర్చు పెట్టే భారం అంతా ప్రభుత్వం మీద వదిలేస్తే వాళ్ళు పనికిమాలిన యుద్ధాలు చేసి పాడు చేస్తారు. కనుక వాళ్ళు తగలేసే లోపున మనం సద్వినియోగం చెయ్యటం అన్న మాట.

మనం ఒక స్వచ్ఛంద సంస్థకి దానం చేసినప్పుడు మనం ఇచ్చే డబ్బు నూటికి నూరు శాతం మన జేబు లోంచి రాదు; పైవాళ్ళ డబ్బు కూడ, వాళ్ళ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా, అందులో కొంత పడుతుంది. (ఇది అమెరికాలోనే కాదు, అనేక ఇతర దేశాలలో కూడ నిజం. కాని నేను ఇప్పుడు అమెరికాలో ఉన్న పరిస్థితిని ఆధారం చేసుకుని చెబుతున్నాను. ఇటుపై కథనాన్ని స్థూలంగా చూడండి తప్ప, ఎకౌంటెంటులా చూడకండి.)

ఎలాగంటారా? అమెరికాలో ఉన్న ఆదాయపు పన్నుల చట్టంలో ఉన్న ఒక మెలిక వల్ల నేను చెక్కు పుస్తకం తీసి ఒక సంస్థకి దానం చేసేనంటే, నా డబ్బుతో పాటు మీ డబ్బు కూడ దానం చేస్తున్నానన్న మాట. ఇది ఎలాగంటే, ఉదాహరణకి నేను 30% టేక్స్ బ్రేకెట్‌లో ఉన్నానని అనుకుందాం. అప్పుడు, నేను 100 డాలర్లు దానం చేసినప్పుడల్లా అమెరికా ప్రభుత్వం వారు నాకు 30 డాలర్లు ముదరా ఇస్తారు. అంటే నేను రాసే చెక్కు 100 డాలర్లకే అయినా, నాకు నిజంగా అయే ఖర్చు 70 డాలర్లే. మిగిలిన 30 నా తరఫున మీరంతా కడుతున్నారన్న మాట. కాని దానం చేసిన పేరు, కీర్తి, పుణ్యం నాకు వస్తున్నాయి. చిత్రగుప్తుడు మీ పద్దులో మీకేమీ రాయటం లేదు.

పైన చెప్పినది ఆదాయపు పన్నుల విషయం. ఇక మనం చిత్రగుప్తుడి సన్నిధికి వెళ్ళిన తర్వాత, ప్రభుత్వం వారు ఎస్టేట్ టేక్స్ విధిస్తారు. ఈ పన్ను వల్ల మనం వదలిపెట్టిన ఆస్తిలో దరిదాపు సగం (అంటే 50 శాతం) పైబడే ప్రభుత్వం కాజేస్తుంది. అంటే ఏమిటన్న మాట? మనం ఇప్పుడు ఒక డాలరు దానం చేసేమంటే నిజానికి మన జేబు లోంచి ఇచ్చేది 35 పైసలే! మిగిలిన 65 పైసలు నోరు వాయి లేని పన్నులు కట్టే ప్రజలు భరిస్తున్నారన్న మాట. కనుక ఇవ్వటం వల్ల మనకాత్మ సంతృప్తి, పుణ్యానికా పుణ్యం. పైపెచ్చు స్నేహితుల దగ్గర పెద్ద మొనగాడిలా పోజులు కొట్టొచ్చు.

మరి పిల్లల మాట? తల్లిదండ్రులుగా మనకి కొన్ని కనీస బాధ్యతలు ఉన్నాయి. మన పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా ఐశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని, మంచి చదువులు చదువుకుని, పెద్ద పదవులు అధిష్టించాలని మనందరికీ ఉండటం సహజం. మనం ఎంత గణించి పిల్లలకి ఇచ్చినా అది చంద్రుడుకో నూలుపోగు అవుతుందే కాని వారి విద్యాబుద్ధులతో వారు గణించే దానితో దీటు రాదు. కనుక వాళ్ళని చదివించటం, మంచి ప్రవర్తనని అలవాటు చెయ్యటం, వాళ్ళు స్వతంత్రంగా వాళ్ళ కాళ్ళ మీద నిలబడి వాళ్ళ జీవితాలు వాళ్ళు బ్రతకగలగటం నేర్పటం మన కనీస ధర్మం. అంతకు మించి అధికంగా పిల్లలకి డబ్బివ్వటం వల్ల వాళ్ళు పాడవటానికి దోహదం చేసినవాళ్ళమే అవుతాము. చిన్నతనంలోనే అవధులు లేకుండా ఐశ్వర్యాన్ని చవి చూసిన పిల్లలు పాడవటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అనుభవం చెప్పటమే కాకుండా శాస్త్రీయ పరిశోధనల ద్వారా తెలిసిన విషయమే.

కోట్లకి పడగలెత్తిన ధనిక వర్గాలలో చాలమంది నేను పైన చెప్పిన సూత్రం ఆకళింపు చేసుకున్నవారే! ప్రపంచంలో రెండో స్థానంలోనో, మూడో స్థానంలోనో ఉన్న ధనికుడు వారెన్ బఫెట్ తన ఆస్తిలో చాల భాగం దానం చేసెయ్యడానికే నిశ్చయించు కున్నాడుట. ప్రపంచంలో అందరి కంటె ధనికుడైన బిల్ గేట్స్ ఈ మార్గాన్ని అప్పుడే అవలంబించి బిలియన్ల తరబడి దానాలు చేస్తున్నాడు.

వీళ్ళందరి దగ్గరా కుళ్ళబెట్టినా కుళ్ళనంత డబ్బుంది. దానిని ఏమి చేసుకోవటమో తెలియక వాళ్ళు దాన ధర్మాలు చేస్తున్నారు, నా దగ్గర కూడా అంత డబ్బు ఉంటే నేను చేస్తాను అనే వాళ్ళు ఉన్నారు. నెల జీతం మీద ఇంటెడు పిల్లని పోషిస్తూ కూడ మా అమ్మ ఎప్పుడూ ఒక వారాల పిల్లాడికి భోజనం పెట్టేది, మనతో

పాటు చారూ అన్నం కుర్రాడూ తింటాడు అనేది. కనుక ఇచ్చే గుణం ఉన్న వాళ్ళకి ఉండక్కర లేదు; ఉన్న దాంట్లోనే ఇస్తారు.

ఎందుకు ఇవ్వాలి? నా కాళ్ళ మీద నిలబడి నేను పైకి వచ్చేనే! అలాగే అందరూ ఎందుకు చెయ్యకూడదు? అని అనే వారు ఉన్నారు. దీనికీ ఒక సమాధానం ఉంది. మా ఊళ్ళో, మమ్మల్ని చూసినవాళ్ళు ఇప్పటికీ అంటారు, మీరంతా కష్టపడి ప్రయోజకులు అయేరు. నిజమే, కాని మీ అమ్మా, నాన్నా చేసిన దాన ధర్మాలే మిమ్మల్ని ఇలా పైకి లేవనెత్తేయి. ఇటువంటి ఆర్ద్రతతో కూడిన మాటల వెనక శాస్త్రీయమైన రుజువులు ఉన్నాయో లేదో తెలియదు కాని, దానం చేసినప్పుడు పోనీలే మన పిల్లలకి మంచి జరుగుతుంది అనుకుంటే మనస్సుకి సంతృప్తి. ఇటువంటి వాటి మీద మీకు నమ్మకం లేక పోతే, ఏదో సాటి వాడికి సహాయం చేసేమనే తృప్తి వర్ణనాతీతం. ఈ తృప్తి అనేది కేవలం మానసికం కాదు. సంతృప్తిగా ఉన్న మెదడు నుండి స్రవించే హార్మోణులు ఆరోగ్యానికి, - ఆయుర్వృద్ధికి తోడ్పడుతాయని వైద్యులు ఒప్పుకుంటున్నారు.

ఏ మత గ్రంథం తీసిచూసినా అవి ఇవ్వమనే ప్రోత్సహిస్తున్నాయి. భౌతికమైన సుఖాలు కోరుకోవటంలో తప్పు లేదు. డబ్బు గణించటంలోనూ, పోగు చెయ్యటంలోను కూడ తప్పు లేదు. డబ్బు గణించమనే చెపుతున్నాది ధర్మశాస్త్రం. రిటైర్ అయిపోయిన నా అమెరికన్ స్నేహితుడు, జాన్ రోసటీ, ఇంకా చిన్నా పెద్దా ఉద్యోగాలు చేసి డబ్బు గణిస్తూ ఉంటే అడిగేను, ఇంత డబ్బు గణించేవు, ఇంకా ఏమి చేసుకుంటావు? అని. ఒక్క క్షణం కూడ తడుముకోకుండా సమాధానం చెప్పేడు, నాకు నచ్చిన ఛారిటీకి దానం చేసెస్తాను అని.

పాత్రత ఎరిగి దానం చెయ్యమన్నారు కదా, ఏ ఛారిటీకి దానం చెయ్యాలి అన్నది మరొక ప్రశ్న. అమెరికాలో ప్రజలు ఇచ్చే దానాలు 90 శాతం మత సంబంధమైన సంస్థలకి వెళుతున్నాయని విన్నాను. ఈ సంస్థలు అందులోంచి కొంత తీసి పీడిత ప్రజల అవసరాలకి (వరదలు, భూకంపాలు, సునామీలు, వగైరా) మళ్ళిస్తారు. విశ్వవిద్యాలయాలకి ఇవ్వటం కూడ బాగా ప్రాచుర్యంలో ఉంది. తరువాత వరుసగా మ్యూజియంలు, లలిత కళలు వస్తాయి. అమెరికాలో ఉన్న భారతీయులు ఎవరికి ఇస్తున్నారు? నేను విన్నది దరిదాపుగా 99 శాతం పైబడి దేవాలయాలకి ఇస్తున్నారుట. కాని ఈ దేవాలయాలు ఇలా వస్తూన్న డబ్బులో కొంత భాగాన్నయినా బీద ప్రజల అవసరాలకి ఖర్చు పెడుతున్నారో లేదో నాకు తెలియదు. మరి తెలుగు వారి సంగతో? నా దగ్గర శాస్త్రీయమైన గణాంకాలు లేవు. కాని తానా, ఆటా వంటి సభలలో జరిగే ఖర్చు చూస్తే మన ఆసక్తి ఎక్కడ ఉందో అర్థం అవుతుంది.

ఎంత ఇవ్వాలి? ఉన్న దాంట్లో మన జీవన బాణీని భంగపరచ వలసిన అవసరం లేకుండా ఎంతో కొంత. మోర్మన్ చర్చి వారు జీతంలో పదో వంతు డొనేషన్‌లా కాకుండా, డూస్‌లా పుచ్చేసుకుంటారు. మనం వానప్రస్థం లోకి వచ్చే తరుణంలో, - ఆధ్యాత్మిక దృష్టి పెరుగుతుంది కనుక అప్పుడు ఇచ్చే దానిని కొంచెం పెంచవచ్చు.

ఎప్పుడు ఇవ్వాలి? గణించిన డబ్బు మన అవసరాలకి సరిపడ్డ తర్వాత కదా దాన ధర్మాలు? తన్ను మాలిన ధర్మం లేదన్నారు. ఇది అక్షరాలా నిజం. నేల విడచి కర్ర సాము చెయ్య కూడదు. అలాగని మనకి ఎప్పుడో అవసరం వస్తుందని ఎన్ని మిలియన్లు దాచినా సరిపోయినట్లు ఉండదు. దీనికి ఒక మార్గాంతరం ఉంది. ఎప్పుడో మనం దివంగతులమైన తర్వాత మన వారసులు మన పేరున దానం చేసేరే అనుకుందాం. దాని వల్ల మనకి సంతోషం రాదుగా? అందుకని మన హయాంలో మన జీవితం ఉన్న తరుణం లోనే, మన అభీష్టాలకి అనుకూలమైన దాన ధర్మాలు చెయ్యటంలో కొంత సొగసుంది.

ఈ ఎప్పుడు ఇవ్వాలి అన్న ప్రశ్నకి మన పురాణాలలో ఒక చమత్కారమైన కథ ఉంది. వామనుడు అడిగిన మూడడుగుల మేర దానం చెయ్యటానికి బలి చక్రవర్తి సిద్ధపడుతూ ఉంటే శుక్రాచార్యులవారు ఆలోచించి రేపు ఇవ్వచ్చులే? అని శుక్రనీతి బోధించబోతే బలి చక్రవర్తి అంటాడు, రేపటికి ఈ బుద్ధి ఉంటుందో ఉండదో, ఇప్పుడే ఇచ్చెస్తాను అని. ఈ ధోరణి నచ్చక, ధారపోసే కమండలపు కొమ్ములో పురుగు రూపంలో శుక్రాచార్యుల వారు అడ్డుకుంటారు. ఏదో అడ్డు పడిందంటూ వామనమూర్తి ఒక పుల్లని బెజ్జంలో పెట్టి తోస్తాడు. అది శుక్రాచార్యులవారి కంటికి తగలగా కన్ను పోతుంది. ఈ కథని మనం రకరకాలుగా అన్వయించుకోవచ్చు.

ఈ కథని ఎందుకు చెప్పేనంటే మనకే కాదు ప్రభుత్వాలకి కూడ ఇవ్వాలనే ఉంటుంది. ఏదో విపత్తు జరిగిన సందర్భంలో ఉన్న ఉద్రేకంలో న్యూస్ కాన్ఫరెన్స్ పెట్టేసి బిలియను డాలర్లు ఇచ్చేస్తున్నాం, చూస్కోండి అని బెదిరించెస్తారు. ఉద్రేకం తగ్గిన తర్వాత వీళ్ళు నిజంగా ఇచ్చేరా లేదా అని మనం వాకబు చేస్తే సాధారణంగా వాగ్దానం చేసిన దాంట్లో ఏ పదో వంతో ఇస్తారు. మనలాంటి మానవ మాత్రులూ ఇంతే, అమెరికా లాంటి ప్రభుత్వాలు ఇంతే! అందుకనే ఇవ్వదలుచుకున్నది ఇచ్చేయటం మంచిది.

షరా: నేను ఇది సరదాకి రాసేను. ఇన్‌కంటేక్స్ చట్టాల గురించి, ఎస్టేట్ టేక్స్ చట్టాల గురించి నా కన్న మీకు ఎక్కువ తెలుసని నాకు తెలుసు. ఈ మెలికలన్నిటిని సందర్శిస్తూ కూర్చుంటే, వ్రతమూ చెడుతుంది, ఫలమూ దక్కదు.

# విలువలు

నోరి రాధిక

బయట కారు ఆగిన శబ్దానికి సోఫాలో కునికిపాట్లు పడుతున్న రేణుక వులిక్కిపడి లేచింది. కిటికీ కర్టెన్లు పక్కకు లాగి చూస్తే బయట నవీన్ కనిపించాడు. ఏదో కారు ఆగివుంది. ఎవరో ఒక అమ్మాయి, చీకటల్లో ముఖం స్పష్టంగా కనిపించటం లేదు. కానీ వేసుకున్న దుస్తులు, blond hair ని బట్టి అమెరికనే అని తెలుస్తోంది. ఆ అమ్మాయిని చేతుల్లోకి తీసుకుని పెదవులపై ముద్దు పెట్టుకుని, "good night, bye honey" అంటున్నాడు నవీన్. చూస్తున్న రేణుక ఒక్కసారి వులిక్కిపడింది. పొరపాటు పడుతున్నానేమో అనుకుని కళ్ళు నులుముకుని ఇంకోసారి మళ్ళీ చూసింది. ఇంతలో ఆ అమ్మాయి కూడా బై చెప్పేసి కారులో కూర్చుంది. కారు వెళ్ళిపోగానే నవీన్ లోపలికి వచ్చాడు.

"అరె, నువ్వింకా నిద్ర పోలేదా?" అన్నాడు రేణుకను చూస్తూ.

"ఎవరా అమ్మాయి?" అడిగింది రేణుక నవీన్ ప్రశ్నకి సమాధానం చెప్పకుండానే. తనకు తెలీకుండానే రేణుక గొంతులో కొంచెం కోపం, కొంచెం ఆరాటం కలగా పులగంగా వినిపించాయి.

"ఎవరు? ఓ, తనా! సిండీ అమ్మా! నా క్లాస్‌మేట్. పార్టీ అయిపోగానే నాకు రైడ్ కావాలంటే ఇచ్చింది. నన్ను వాకిట్లోనే దించేసి వెళ్ళిపోయింది"- చాలా క్యాజువల్‌గా అన్నాడు నవీన్.

"ఉత్త క్లాస్‌మేటే అయితే మరి అంత సన్నిహితంగా వున్నావెందుకు?" - అడగలేక అడగలేక మెల్లిగా అడిగింది రేణుక. ఆ సన్నివేశం మళ్ళీ ఒక్కసారి కళ్ళ ముందు కనిపించినట్లయి మనసంతా చేదు మింగినట్లు ఎలాగో అయింది.

"సన్నిహితమా? అంటే?" అయోమయంగా అడిగాడు నవీన్.

"అంటే ఆ అమ్మాయికి నువ్వు వీడ్కోలు చెప్పిన విధానం గురించి అడుగుతున్నాను" - ఈసారి కొంచెం తీక్షణంగానే అంది రేణుక. 'ఇంకా ఎంత విడమరచి చెప్పాలి' అని మనసులో కొంచెం విసుక్కుంది.

"గుడ్‌నైట్ చెప్పి బై చెప్పి పంపేసాను. దీంట్లో అంత అప్‌సెట్ అవ్వాల్సింది ఏముంది?" - మెల్లిగా గొణిగాడు నవీన్. అతనికి మెల్లి మెల్లిగా ఇప్పుడు తెలుస్తోంది తల్లి ఏ విషయం గురించి నిలదీస్తోందో.

"వుత్త గుడ్‌నైట్, బై చెప్పి పంపేసి వుంటే నేనిలా అడగాల్సిన అవసరం వుండేదే కాదు. పరాయి ఆడపిల్లని, వుత్త క్లాస్‌మేట్ మాత్రమే అయిన అమ్మాయిని చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇది నీకు సమంజసంగా అనిపిస్తోందా?" - గట్టిగా అడిగింది రేణుక. పెద్దవాడయి కాలేజ్‌లో చదువుతున్న కొడుకు. ఈనాడు ఇలాంటి ప్రశ్నలు వేయాల్సి రావటం చాలా ఇబ్బందిగా వుంది. 'ఈయన వుండి వుంటే బాగుండేది. సమయానికి వూళ్ళో లేరు' అనుకుంది మనసులో విసుగ్గా భర్తను గురించి.

"అమ్మా! good night kiss ఇవ్వటం ఇక్కడి ఆచారం. ఈ సంగతి నీక్కూడా తెలుసు. ఇంత చిన్న విషయానికి నువ్వింతగా కోపం....." -

నవీన్ ఇంకా ఏదో చెప్పబోతూంటే మధ్యలోనే అడ్డం వచ్చి అంది రేణుక.

"ఒరేయ్! ఈ దేశం పద్ధతులు, ఆచారాలు నీకంటే ముందు నుండీ ఇక్కడ వుంటున్న నాకు నీకంటే బాగానే తెలుసు. నేను ఇక్కడి ఆచారాల సంగతి అడగటం లేదు. మన పద్ధతి, మన ఆచారాల సంగతి గుర్తు చేస్తున్నాను. మన సంస్కృతిలో వయసులో వున్న మగపిల్లాడు ఎవరిని గాఢంగా కౌగిలించుకుని పెదవుల మీద ముద్దు పెట్టుకుంటాడో తెలుసా? నీకు చిన్నప్పటినుండీ నేను నూరిపోసిన మన విలువలు ఏమన్నా గుర్తున్నాయా? పైగా చిన్న విషయం అంటావేమిటి? ఇది చిన్న విషయం లాగా కనిపిస్తోందా నీకు? ఇదేనా చిన్నప్పటి నుండీ ఇంట్లో నువ్వు నేర్చుకున్నది?" - కోపంగా అడిగింది. చెట్టంత ఎదిగిన కొడుకుని ఇలా నిలదీసి అడగటానికి ఎంత ఇబ్బంది అనిపించినా, 'తప్పదు. ఇవాళ ఇబ్బంది అనుకుని మౌనంగా వూరుకున్నా, వాడే తెలుసుకుంటాడులే అని వదిలేసినా రేపు ఇంతకంటే పెద్ద ఇబ్బందులే ఎదురయ్యే ప్రమాదం రావచ్చు. దీన్ని మొక్కగా వున్నప్పుడే వేళ్ళతో సహా పీకేయాలి' అనుకుంది మనసులో.

"అమ్మా! When you are in Rome, be like a Roman అన్నారు. బయట నలుగురిలో తిరుగుతున్నప్పుడు అందరిలా వుండకపోతే ఎంత నగుబాటుగా వుంటుందో తెలుసా?" - ఉక్రోషంగా అన్నాడు నవీన్.

"ఏమిటిరా నగుబాటు? అందరిలా వుండాలని మన valuesకి విరుద్ధమైనా కూడా అన్ని విషయాలలోనూ వాళ్ళ పద్ధతులు అవలంబిస్తామా? ఏ దేశంలో వున్నా, ఎవ్వరితో మసలుతున్నా మన దేశ పద్ధతులు, మన సంస్కృతిని మరచిపోయి తోసిరాజని అవసరం లేదు. అలా అని నలుగురిలోనూ వెలివేసినట్లుగా కూడా ఫీల్ అవ్వాల్సిన అవసరం లేదు. We need to draw a line when we need to. చిన్నప్పటి నుండీ ఇదే నీకు నేర్పాను నేను. At least నేర్పానని, నువ్వు నేర్చుకున్నావని అనుకున్నాను" - disappointed గా అంది రేణుక. తనకు తెలీకుండానే తనకే తెలియని ఏదో బాధ ఆమె గొంతులో పలికింది.

"అమ్మా! నువ్వు చెప్పింది అన్ని సమయాలలోనూ Workout కాదు. బయట మా సర్కిల్‌లో ఎలాంటి ప్రెషర్స్ వుంటాయో నీకు తెలీదు" అన్నాడు నవీన్. తల్లిని ఇంకా కన్విన్స్ చేయాలని ప్రయత్నిస్తున్నాడు.

"నాకు తెలుసురా. పాతిక, ముప్పై ఏళ్ళ క్రితం నేను కూడా ఇక్కడ Masters చేసాను. ఇక్కడ స్టూడెంట్ లైఫ్ ఎలా ఉంటుందో, వాళ్ళు ఎలాంటి ప్రెషర్స్ ఫేస్ చేస్తారో నాక్కూడా తెలుసు. కాకపోతే అప్పటికంటే ఇప్పుడు ఇంకొన్ని ఎక్కువ ప్రెషర్స్ వుండచ్చు. కానీ ఏవో ప్రెషర్స్ వున్నాయని వాటికి లొంగిపోతే ఎలా? మన ఆలోచన అంటూ ఇంక ఏమీ లేదా? ఎలాంటి ప్రెషర్స్ వున్నా, మన ఐడెంటిటీని మనం ఎప్పుడూ మరిచిపోకూడదు. పోగొట్టుకోకూడదు. ఇవన్నీ నువ్వు నేర్చుకుంటావనే నేను చిన్నప్పటినుండీ నీకు రకరకాల మనుషులతో మసలటం నేర్పాను. Diversified cultures కి exposure వుంటుందని Indian friendsతో పాటు American friends కూడా వుండేట్లు, White friends తో పాటు black friends కూడా వుండేట్లు చూసాను. స్నేహానికి గుణంతో మాత్రమే సంబంధం. అంతే కానీ ఇంకే విషయంతోనూ సంబంధం లేదు. కానీ సంస్కృతి వేరు. అది మనిషిలో అంతర్వాహినిలా ఎప్పుడూ కలిసిపోయి వుంటుంది. ఎంతమందిలో వున్నా, ఏ దేశంలో ఎక్కడ వున్నా మన స్వంత ఐడెంటిటీని గుర్తు చేస్తూ వుంటుంది. ఆ ఐడెంటిటీనే మర్చిపోవద్దని నీకు మరీ మరీ చెప్తున్నాను. ఎన్ని ఏళ్ళబట్టి ఈ దేశంలో వుంటున్నా We are still Indians అని అనుక్షణం నువ్వు గుర్తు పెట్టుకోవాలని నేను గాఢంగా కోరుకుంటున్నాను. మన ఆచారాలు, సంస్కృతి, విధానాలు పూర్తిగా వేరు. ఈ విషయం చిన్నప్పటినుండీ నీక్కూడా తెలుసు" అంది రేణుక.

"ఎంత తెలిసినా అనుక్షణం ఆచరణలో పెట్టాలంటే ఒక్కొక్కసారి ఎంత కష్టమో నీకు తెలీదమ్మా! మీరు బాధపడతారని, ఏం చేస్తే ఏం తప్పో అని అస్తమానూ మేము ఎంత సందిగ్ధంలో వుంటామో, మాకిష్టమున్నా మీకు నచ్చదని, స్నేహితులు నవ్వుతున్నా లెక్క చేయక ఎన్ని పనులు చేయటం మానేస్తామో మీ తరం తల్లిదండ్రులకి అసలే తెలీదు" అక్కసుగా అన్నాడు నవీన్.

"ఏమిటిరా మాకు తెలీంది? ఏమన్నా అంటే మనిద్దరి తరాలు వేరు అంటారు. generation gap అంటారు. ఈ తరాలు, అంతరాలు రేపు మీ పిల్లలు కూడా అంటూ వుంటే అప్పుడు మీకు తెలుస్తుంది. అసలు ఎంతసేపూ మిమ్మల్ని సరిగ్గా అర్థం చేసుకోవటటం లేదని మమ్మల్ని blame చేయటం తప్ప మరి మిమ్మల్ని అర్థం చేసుకోవటానికి మీ తరం వాళ్ళెప్పుడన్నా ప్రయత్నించారా? మీ కొరకు మాకిష్టమైన పనులెన్నో చేయటం మానుకున్నామని పెద్ద వాపోతున్నావు. అసలు ఏమిటిరా అంత తప్పనిసరి, ఇష్టం అయిన పనులు? కాస్త చెప్పు, నేను కూడా వింటాను. మరి మాకు తెలియనప్పుడు మీరన్నా చెప్పడానికి ఏమన్నా ప్రయత్నించారా? మరి మీకోసం మీరు పుట్టినప్పటినుండీ మేమెన్ని త్యాగాలు చేసామో, చేస్తున్నామో మీరు ఏమన్నా గుర్తిస్తున్నారా? ఇండియాలో కులాలు, మతాలు, లంచాలు, రికమెండేషనులు అంటూ చదువులలోనూ, ఉద్యోగాలలోనూ, అన్నిచోట్లా రకరకాల అడ్డంకుల వలన మంచి అవకాశాలు దొరకవని ఇష్టం లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడే వుండిపోయిన అనేకమంది తల్లిదండ్రులు నాకు తెలుసు. వున్న ఒక్క కొడుకు or కూతురు పై చదువులకోసం అమెరికా వెళ్తానంటే రేపు వృద్ధాప్యంలో మమ్మల్ని ఎవరు చూస్తారన్న అనుమానం, భయం కూడా పెట్టుకోకుండా పిల్లల భవిష్యత్తు కోసం వున్న ఆ ఒక్క సంతానాన్ని మనస్ఫూర్తిగా, సంతోషంగా విదేశాలకి పంపిన నిస్వార్థ తల్లిదండ్రులు నాకు తెలుసు. ఈ దేశానికి వచ్చే అవకాశం, వయసు గడిచి పోయిన తర్వాత వచ్చినా, కనీసం తమ పిల్లల భవిష్యత్తన్నా బాగుంటుందని ఎటూ కాని వయసులో ఈ దేశానికి వచ్చి అనేక కష్ట నష్టాలు సంతోషంగా సంతానం కోసం భరించిన త్యాగమూర్తులైన తల్లిదండ్రులు నాకు తెలుసు. మరి ఇవన్నీ నీకు తెలుసా? పోనీ ఇంత ఎందుకు? నీ కళ్ళ ఎదురుగా కనిపించే మన విషయమే తీసుకో. నువ్వు పుట్టని క్రితమే మేము ఇక్కడికి వచ్చేసాము. మా సంతోషాన్ని భంగపరచటం, మా భవిష్యత్తుని ఆటంకపరచడం ఇష్టంలేక మీ తాతయ్య సంతోషంగా మమ్మల్ని పంపేసారు. ఆ తర్వాత నువ్వు పుట్టావు. ఇంక నీ భవిష్యత్తు కోసం మేం కూడా

...ండాలని నిర్ణయించుకున్నాము. చిన్నప్పుడు నీకు చీటికీ మాటికీ సుస్తీ [illegible]. Daycare కి పంపిన రెండు రోజులకల్లా డయేరియానో, ear ఇన్‌ఫెక్షనో, దగ్గో, జలుబో ఏదో ఒకటి వచ్చేసేది. ఇంక ఈ Daycareతో లాభంలేదని నేను జాబ్ మానేసాను. ఆర్థికంగా కొంచెం ఇబ్బందే అయినా నీ ఆరోగ్యం కంటే ముఖ్యం కాదనుకున్నాను. ఆ తర్వాత నువ్వు స్కూల్‌కి వెళ్ళటం మొదలైన తర్వాత కూడా నేను మళ్ళీ జాబ్ చేయాలనుకోలేదు. ఇంట్లోనే వుంటే నీ బాగోగులన్నీ విపులంగా, తీరికగా చూడచ్చని, అన్ని విషయాలలోనూ నిన్ను బాగా గైడ్ చేయటానికి తగినంత సమయం వుంటుందని ఇంక నా జాబ్ సంగతి పూర్తిగా మర్చిపోయాను. నువ్వు పెద్దవాడివైన కొద్దీ నీ activitiesతో నేను కూడా పూర్తిగా బిజీ అయిపోయాను. స్విమ్మింగ్ అనీ, టెన్నిస్ అనీ, బేస్‌బాల్ అనీ, అదనీ, ఇదనీ నిన్ను అనేకచోట్ల డ్రాప్ చేసి పికప్ చేసుకోవటంతోనే నా రోజంతా గడిచిపోయేది. ఎప్పుడు చూసినా రోడ్డు మీద డ్రైవ్ చేస్తున్నట్లే వుండేది నాకు. నువ్వు ఇంకొంచెం పెద్దవాడివైన తర్వాత ఇక్కడ నేర్చుకుంటున్న Western music తో పాటు Indian classical dance కూడా నేర్చుకుంటానన్నావు. భరతనాట్యం మీద ఆసక్తి కలిగిందన్నావు. ప్రతి సమ్మర్‌లోనూ నిన్ను మద్రాస్ తీసికెళ్ళి ఆ మూడు నెలలూ అక్కడ అపార్ట్‌మెంట్‌లో వుండేదాన్ని, గుర్తుందా? ఇక్కడ సరైన తిండి లేక మీ నాన్నకి ఎంతో ఇబ్బందిగా వుండేది. అయినా నీ ఇంట్రస్ట్‌ని ప్రోత్సాహపరచాలని, నిన్ను నిరుత్సాహపరచకూడదని పట్టుదలగా every summerలో ఇది ఒక duty లాగా చేసాను. అసలు ఈ దేశంలోనే చాలామంది భరతనాట్యం టీచర్లు చాలా విద్వత్తు వున్నవాళ్ళు వున్నారు. వాళ్ళ దగ్గర నేర్పిస్తే ఏమాత్రం లోటు లేకపోయినా, ఈ వంకన నువ్వు ఇండియాలో ఎక్కువ టైమ్ గడపచ్చని, మన ఫ్యామిలీతో పాటుగా మన దేశానికి, మన సంస్కృతికి, మన ఆచార విధానాలన్నింటికీ నువ్వు బాగా దగ్గరయే అవకాశం వుందని ప్రతీ ఏడూ ఇది ఒక mission లాగా చేసాను. కానీ అక్కడ ఎప్పుడూ ఏవో గొడవలు, కర్ఫ్యూలు, కొట్లాటలు, స్ట్రైక్‌లు - అస్తమానూ ఏవో ఒకటి జరుగుతూనే వుండేవి. ఇప్పుడు అక్కడ కూడా ఇక్కడిలాగానే కార్లు అవీ rent చేయచ్చనుకుంటాను. కానీ అప్పుడు ఆ వసతులేవీ వుండేవి కావు. ఇక్కడేమో అన్ని సుఖాలకి అలవాటు పడ్డవాళ్ళం. అక్కడేమో అవేవీ దొరకవు. పైగా ఆటోలు, బస్సులు లాంటివి కూడా ఊళ్ళో గొడవల వల్ల అస్తమానూ నడిచేవి కావు. విపరీతమైన ఎండలు, మంచినీళ్ళు కూడా తాగడానికి దొరికేవి కావు. Electricity cut వుండేది. ఎ.సి. సంగతి కాదు కదా, కనీసం ఫ్యాన్ వేసుకోవడానికి కూడా వుండేది కాదు. ఇన్ని తిప్పలు పడుతూ కూడా every summer ఇక్కడ మీ నాన్నను వదిలేసి అక్కడికి వెళ్ళాల్సిన అవసరం నాకేముందిరా, నీ కోసం కాకపోతే? పోనీ తీరా ఇంత కష్టం పడ్డ తర్వాత నువ్వేం చేసావు? కొంతకాలం అయిన తర్వాత భరతనాట్యం చేయటానికి ఏదో సంకోచంగా వుంది, తబలా నేర్చుకుంటానన్నావు. ఇన్నేళ్ళ శ్రమ, ఖర్చు, ప్రాక్టీసు వృధా అవుతున్నా - సరిగ్గా గుర్తు తెచ్చుకో, నేను కానీ మీ నాన్న కానీ నిన్ను ఒక్కమాటన్నా అనలేదు. ఇదేమని ప్రశ్నించలేదు. అవునా? మళ్ళీ మద్రాస్‌కి నా ట్రిప్స్ మొదలయ్యాయి, ఈసారి నీ తబలా కోసం. మాటిమాటికీ ఈ Overseas trip వల్ల అప్పటికే discontinue అయిన నా కెరీర్ పూర్తిగా నాశనం అయిపోయింది. మాస్టర్స్ దాకా చదివాను. తెలివైనదాన్ని. సమర్థురాలిని అయినా నా కంటూ ఒక కెరీర్ అంటూ లేకుండా అయిపోయింది. అయినా ఒక్కసారన్నా బాధపడలేదు. నా జీవితానికి అర్థం, పరమార్థం నా మొగుడు, సంతానం, సంసారమే అనుకున్నాను. ప్రతి నిముషానికీ మారే నీ అభిరుచులకి మేమెప్పుడూ వినుక్కోలేదు. ఖర్చు అయినా, శ్రమ అయినా, కష్టమయినా, నష్టమయినా ఓపికగా భరించాము. మరి ఇవన్నీ ఏమిటి? కేవలం బాధ్యతలేనా? ఇంకేమీ కాదా? ఎన్ని గంటలు, రోజులు, వారాలు, నెలలు నీతోపాటు కూర్చుని హోంవర్క్‌లని, ప్రాజెక్ట్‌లని, ప్రెజెంటేషన్స్‌అని, అవనీ, ఇవనీ నీకు హెల్ప్ చేసాను? ఇదంతా ఏమిటి? ఇది కూడా కేవలం బాధ్యతేనా? ఇంకేమీ కాదా? ఒకవేళ బాధ్యతే అయితే, ఇంకేమీ కాకపోతే, వాటి కోసం మేము ఇంతదూరం వెళ్ళి, ఇన్ని కష్ట నష్టాలకోర్చాలా? ఎంతసేపూ మేము స్నేహితులతో కలిసి మీకోసం అది చేయలేదు, ఇది చేయలేదు అని బాధపడతారే కానీ, మీ తల్లిదండ్రులు మీకోసం చేసే త్యాగాలు, పడే శ్రమ మీరెప్పుడన్నా గుర్తించారా? నువ్వు స్కూల్‌లో వున్నప్పుడు gangsలో ఎక్కడ ఇరుక్కుపోతావోనని, drugs, సిగరెట్లు, drinking లాంటి దురలవాట్లలో నీకు తెలీకుండానే ఎక్కడ involve అవుతావోనని నేను, మీ నాన్న ఎంత తాపత్రయం పడేవాళ్ళమో, ఎన్ని జాగ్రత్తలు తీసుకునేవాళ్ళమో ఏమన్నా గుర్తుందా? ఈ దేశంలో మా తల్లిదండ్రులు మీ wellbeing కోసం చేస్తున్న అంతులేని త్యాగాలు, తీసుకుంటున్న అదనపు జాగ్రత్తలను మీరెప్పుడన్నా గుర్తించారా? నీకున్న Non-Indian friends లో ఎంతమంది తల్లిదండ్రులు పిల్లల కోసం ఇంత కష్టపడుతున్నారు? 18 ఏళ్ళు వచ్చినప్పటినుండీ హైస్కూల్ అయిపోయింది, you are on your own, your life is your own responsibility అంటున్నారు. అవునా? మరి మేము ఎప్పుడూ అలా అనలేదు. నువ్వు కాలేజీలో వున్నా ఇంకా నీ మంచి చెడ్డల గురించి తాపత్రయ పడుతూనే వున్నాం. అవునా? మాతృమూర్తి, మాతృదేశం, మాతృభాష ఒకటే అన్న ఉద్దేశ్యంతో మన మాతృభాష నీకు నేర్పటానికి, ఇంట్లో నువ్వు ఇంగ్లీషులో కాకుండా తెలుగులో మాత్రమే మాట్లాడే అలవాటు చేయటానికి ఎన్ని అవస్థలు పడ్డాను? ఇప్పుడు గర్వంగా resumeలో రాసుకుంటున్నావు మూడు భాషలలో proficiency వుందని. దీని వెనక మా కృషి, పట్టుదల ఎంతగా వున్నాయో గుర్తించావా? నువ్వు middle schoolలో వున్నప్పటినుండీ voluntary work కోసం Redcross కి, hospitals కి తీసికెళ్ళేదాన్ని. తోటివారికి నిస్వార్థంగా సేవచేసే concept దాంట్లో వున్న తృప్తి, ఆనందం నీకు తెలియాలని నీతోపాటు నేను కూడా అంత సమయం వెచ్చించి శ్రమపడేదాన్ని. ఇవన్నీ ఇప్పుడు నీ resume లో ఎంత impressive గా వున్నాయో, మరి వీటన్నిటి వెనుక నీ తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంత వున్నాయో తెలుస్తోందా? నీతోటి American friends చాలామంది అక్కడా ఇక్కడా చిన్న చిన్న odd jobs చేస్తూ వాళ్ళ ఖర్చులకి సరిపడే డబ్బు వాళ్ళు సంపాదించుకుంటూ వుంటే, దాంట్లో ఏమాత్రం తప్పు లేకపోయినా మేము నిన్ను ఎప్పుడూ అలా చేయనివ్వలేదు. ఆ టైమ్ కూడా చదువుకోసమే spend చేయమని, నీకు కావాల్సిన financial support అంతా మేమే ఇచ్చాము. అవునా? మరి నీకు convenient గా వున్న విషయాల్లో వేరేవారితో పోల్చుకుంటున్నప్పుడు, ఇలాంటి విషయాల్లో కూడా పోల్చుకుంటున్నావా? లేక ఆ అవసరమే అసలు లేదనుకుంటున్నావా? పిల్లల మీద కొంతవరకు బాధ్యతలను వదిలేయటంలో తప్పు లేకపోయినా, నార్మల్‌గా మన కల్చర్‌లో అలా చేయకుండా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలిగే శక్తి వచ్చేవరకు ఎంత ఆలస్యమయినా వారి బాధ్యతంతా తల్లిదండ్రులు భరిస్తారు. అవునా? కనుక ఈ విధంగా మీకు best of both worlds దొరకటం లేదా? చిన్నప్పటినుండీ మా దగ్గర నుండి ఇలాంటి సహాయ సహకారాలు అలవాటు అవటం వలన, I am sure, రేపు నువ్వు జాబ్ చేస్తూ పెళ్ళిచేసుకుని పిల్లల్ని కన్న తర్వాత కూడా మా అండదండలు ఇలాగే ఇంకా expect చేస్తూనే వుంటావు. ఎందుకంటే మీ అవసరం వచ్చేసరికి అక్కడ మన సంస్కృతి, సంప్రదాయాలు అక్కరకు వస్తాయి. అదే మీకు అడ్డం అనిపించినపుడు మాత్రం అమెరికన్సులాగా ఎందుకు వుండరు? ఇంటా బయటా వేరు వేరు కల్చర్స్‌లో మమ్మల్ని ఎందుకు ఇలా నలిపేస్తున్నారు? మీ కోసం స్నేహితులతో మా సరదాలని ఎన్ని చంపుకుంటున్నాము? అంటూ మాకోసం ఏవో త్యాగాలు చేస్తూ, ఇంకేవో పోగొట్టుకుంటున్నట్లు బాధపడిపోతారు. అవునా?"

ఊపిరి తీసుకోవటానికి తన వాక్ప్రవాహాన్ని కాస్త ఆపింది రేణుక.

నవీన్‌కి ఏమనాలో తోచలేదు. తల్లి అన్నమాటలలో అబద్ధం ఏదీ లేదు. మెల్లి మెల్లిగా అతనికి తన తప్పు తెలుస్తోంది. విషయాన్ని అవసరానికి మించి stretch చేసానని గుర్తించాడు. అయినా ఏమనాలో తోచలేదు. కొడుకు సందిగ్ధం రేణుక గమనించింది. అతని దగ్గరికి వచ్చి భుజం మీద చెయ్యివేస్తూ నెమ్మదిగా అంది-

"నవీన్! నిన్ను దెప్పటానికి ఇదంతా నేను చెప్పలేదు. మాటిమాటికీ మా కొరకు నీ కోరికలను తీర్చుకోకుండా ఏవో త్యాగాలు చేసేసి ఏవేవో కోల్పోతున్నట్లు నువ్వు మాట్లాడితే అది నిజం కాదని, మేము తల్లిదండ్రులుగా అనుక్షణం మీ మంచి కోరుతూ మిమ్మల్ని సరైన మార్గంలో నడిపించటానికి సహాయపడే గైడ్ లాగానో, ఫ్రెండ్ లాగానో మాత్రమే వుండటానికి తాపత్రయం పడతామని, మేము బతికున్నంతవరకు మీ మంచి చెడ్డల బాధ్యతలు వహించటానికి ఏమాత్రం జంకమని, దానికోసం ఎన్ని కష్టనష్టాలన్నా భరించటానికి, ఎంతకాలమన్నా వెచ్చించటానికి ఎప్పుడూ సిద్ధమని నీకు అర్థంఅయ్యేలాగా చెప్పటానికే ఇంత చెప్పాల్సి వచ్చింది"

రేణుక గొంతులో ప్రేమ, అనునయం వినిపిస్తున్నాయి. నవీన్ ఇంకా మౌనంగానే వున్నాడు.

రేణుకే మళ్ళీ అంది "నవీన్! నువ్వు సరిగ్గా గుర్తు తెచ్చుకో. మనం ఇండియన్స్ కాబట్టి ఇక్కడి వాళ్ళలాగా అస్సలు వుండద్దని కానీ, ఇక్కడి పద్ధతులు ఏమాత్రమూ అవలంబించద్దు అని కానీ, ఇక్కడి సుఖాలు, సరదాలు అనుభవించద్దని కానీ, బయట స్నేహితుల దగ్గర alienatedగా వుంటూ నిన్ను చిన్నచూపు చూడటానికి అందరికీ అవకాశం ఇవ్వమని కానీ మేము ఎప్పుడూ చెప్పలేదు. అలాగే స్నేహితులతో చిన్నప్పుడు sleepoversకి కానీ, పెద్దయిన తర్వాత పార్టీలు, picnicsకి కానీ వెళ్ళద్దని కూడా మేమెప్పుడూ ఆంక్షలు పెట్టలేదు. కానీ ఎక్కడ వున్నా, ఎవరితో వున్నా, ఏం చేస్తున్నా మన పద్ధతి, ఆచారలని మర్చిపోవద్దని మాత్రమే చెప్పాను. ఎందుకంటే ఎవరికైనా సరే, సంస్కృతి, సంప్రదాయాలన్నవి ఒక ధార వంటివి. అవి శాశ్వతంగా ఎప్పుడూ ఏ అడ్డు లేకుండా ప్రవహిస్తూనే వుంటాయి, ప్రవహిస్తూనే వుండాలి. మా పెద్దవాళ్ళ దగ్గర నుండి మాకు, మా దగ్గర నుండి నీకు, నీ దగ్గర నుండి రేపు నీకు పుట్టబోయే పిల్లలకి, ఇలా ఈ వారసత్వ సంపద కొనసాగుతూనే వుంటుంది, కొనసాగుతూనే వుండాలి కూడా. అందుకే నీకు ఇంతగా విడమరచి చెప్తున్నాను.

# వచనకవిత్వంలో తిలక్

- వైదేహిశశిధర్

తెలుగు, వాళ్ళ ప్రతిభ చాకచక్యం అంతా పద్యకవితా నిర్మాణంలో, పద్యపు నడకలో ప్రస్ఫుటమవుతుంది. ఛందోబద్ధంగా వ్రాయబడిన వృత్తాలు పద్యాలలో కవి తాలూకు కవితా శక్తికి, భావనాశక్తికి సంబంధం లేకుండానే ఒక గొప్ప సొగసు ఉంది. మరీ అంత గొప్ప కవిత్వం కాని కవిత్వం కూడా ఆ పద్యపు నడకలో ఉన్న సహజమైన సౌందర్యం వల్ల గొప్ప .కవిత్వమేమో అనిపిస్తుంది. ఆ మేరకు పద్యం తన మనుగడ కోసం కవి మీద ఆధారపడదు. అంతే కాదు, ఆ నడక వల్ల సహజంగానే పద్యానికి కంఠవశమయ్యే లక్షణం కలుగుతుంది, కవి తాలూకు కవితా శక్తి, ప్రతిభతో నిమిత్తం లేకుండా.

వచనకవిత్వం అలా కాదు. వ్రాయటం చాలా సులభం అనిపిస్తుంది. కానీ ఆకట్టుకుని కంఠవశమయ్యే వచనకవిత్వం వ్రాయటం కష్టం. ఎందుకంటే వచనకవిత్వానికి స్వతహాగా ఒక నిర్దుష్టమైన నిర్మాణం కానీ, నడక కానీ లేదు. పూర్తిగా కవి తాలుకు భావనాశక్తి మీద, శిల్పం మీద, కవితాశక్తి మీద ఆధారపడుతుంది. కంఠవశం అయ్యే లక్షణం సహజంగా వచన కవిత్వానికి లేదు. అది కవి తాలూకు కవితా శక్తి, ప్రతిభ మీద పూర్తిగా ఆధారపడుతుంది. అటువంటి భావనాశక్తి, చక్కటి శిల్పం కలిగి కంఠవశం అయ్యే లక్షణం కలిగిన కవిత్వం వ్రాసిన ఆధునిక కవులలో శ్రీ బాలగంగాధర తిలక్ ప్రముఖులు.

శ్రీ తిలక్ వ్రాసిన కవితా సంపుటి 'అమృతం కురిసిన రాత్రి'. చదివిన ప్రతిసారీ అమృతం కురిసినట్లే ఉంటుంది. ఆయన కవిత్వంలో మనల్ని ప్రధానంగా ఆకర్షించేది ఆయన భావుకత. కవి తన భావావేశాన్ని కవిత్వీకరించినపుడు తన అనుభూతిని, కవితా భావనల గాఢత్వాన్ని ఇంచుమించు అదే భావనాతీవ్రతతో పాఠకులకి అందించగలగటం కవిత్వలక్ష్యం. అది ఏ అనుభూతి అయినా కావచ్చు, ఆనందం, ఆ-హ్లాదం, ఆవేదన, దుఃఖం అది ఏదైనా మన అనుభవం లోకి రావాలి. తిలక్ తన భావావేశాన్ని చాల సునాయాసంగా, అతి రమ్యంగా తన కవిత్వం ద్వారా మనకి అందిస్తారు. 'అదృష్టాధ్వగమనం' కవితలో భావుకతతో పాటు సరళంగా సాగిపోయే ఆయన శైలి - ఆకట్టుకుంటుంది.

"ఇప్పటికీ మధుమాసంలో సహకార తరువుల క్రింద పవ్వళించిన వేళ నా గళాన సౌందర్య మధూళి చిందుతుంది. ఇప్పటికీ దిగులు నీరు నిండిన కోటి మనస్సరస్సీరాల నా కవిత కోరికల కోణాకారపు కొత్త చెట్లను నాటుతుంది"

